శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

గురువారం, 20 జులై 2023



కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ అమిత్ షాతో శ్రీ పవన్ కళ్యాణ్ భేటీ

జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ అమిత్ షా గారితో సమావేశమయ్యారు. బుధవారం రాత్రి ఢిల్లీలోని హోమ్ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. సుమారు 25 నిమిషాలపాటు సాగిన ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వర్తమాన రాజకీయ అంశాలతోపాటు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి అనుసరించాల్సిన ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు నిర్మాణాత్మక, నిర్ణయాత్మక, సుసంపన్నమైన భవిష్యత్ అందించేందుకు శ్రీ అమిత్ షా గారితో జరిగిన చర్చలు దోహదపడతాయి అన్నారు. ఈ సమావేశంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు.

ప్రముఖ రచయిత శ్రీ రమణ ఆత్మకు శాంతి చేకూరాలి

శతఘ్ని న్యూస్: ప్రముఖ రచయిత, పాత్రికేయులు శ్రీరమణ గారి మరణం బాధాకరమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీరమణ గారు రాసిన 'మిథునం' కథ చదువుతుంటే మన తెలుగుదనం, ఆలుమగల ఆప్యాయతలు, కుటుంబ బంధాలు... కళ్ల ముందు కనిపిస్తాయి. సునిశిత హాస్యం, పదునైన వ్యంగ్యం రాయడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. శ్రీకాలమ్, శ్రీఛానెల్ లాంటి శీర్షికల ద్వారా చేసిన రచనలు పాఠకులను ఆకర్షించాయి. శ్రీరమణ గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని శ్రీ పవన్ కళ్యాణ్ అన్నారు.

వార్నింగ్ ఇచ్చినా మారని మంత్రి రోజాపై నిప్పులు చెరిగిన కిరణ్ రాయల్

సిగ్గుకే సిగ్గేస్తుంది సిగ్గులేని రోజా
ఈసారి మా జనసేనానిపై నోరు జారితే రోజా ముత్తాతల జాతకాలు బయట పెడతాం
రాజధానికి దిక్కులేదు ఐపీఎల్ అవసరమా రోజా
బాలీవుడ్ నటి సన్నీలియోన్ మాటను రోజా పాటిస్తుందా
శ్రీరెడ్డిని మించి రోజారెడ్డి సెగ

శతఘ్ని న్యూస్: తిరుపతి: ఎన్నిసార్లు వార్నింగ్ ఇచ్చినా రోజా సిగ్గుకే సిగ్గేస్తుంటే.. అన్నీ విడిచిన ఈ సిగ్గులేని రోజా తమ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్ అని పలుమార్లు విమర్శించడాన్ని జీర్ణించుకోలేని.. జనసేన పార్టీ నేతలు కిరణ్ రాయల్, ఆకేపాటి సుభాషిని లు నిప్పులు చెరిగారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం మీడియా ముందు జనసేన నాయకులు హేమ కుమార్, కొండ రాజమోహన్ , వినోద్, దుర్గా, చందన తదితరులతో కలిసి వీరు మాట్లాడుతూ... అప్పుల ఊబిలో ఉన్న రోజా వైకాపా పంచన చేరి నేడు బెంగళూరు, చెన్నె తదితర నగరాలలో భవనాలను నిర్మిస్తూ , కోట్ల రూపాయల కారులలో తిరగడం వేనక ఎంత ప్యాకేజీ తీసుకున్నావు రోజా అంటూ ప్రశ్నించారు. మా పవన్ పై విమర్శలు చేస్తూ వైసీపీ అధిష్టానం నుంచి బలమైన ప్యాకేజీలను వెనకేసుకుంటున్న రోజా ఓ పెద్ద ప్యాకేజి స్టార్ అంటూ దుయ్యబట్టారు. బాలీవుడ్ నటి సన్నీ లియో రోజా ను ఉద్దేశించి నేను ఆ ఆ వృత్తి నుండి బయటకు వచ్చేసా, నువ్వు ఇంకా రాలేదా రోజా అని విమర్శించిన మాట మరిచావా మంత్రి రోజా అంటూ హాస్య పూరితంగా గత నిజాలను గుర్తుచేశారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా ఐపీఎల్ నిర్వహించడం అవసరమా రోజా అంటూ .. ఐపిఎల్ బదులుగా (రోజా ఐపీఎల్) ఆర్పిఎల్ అని పెట్టుకో నీ గ్రౌండ్లో ప్లేయర్లు చాలకుంటే మా జనసేన సైనికుల్ని పంపు తామంటూ చురకలు విసిరారు. ఒక్కడే ఒంటరిగా సింహంలా మా జనసేనాని ఎక్కడికైనా వారాహిలో వస్తాడని, త్వరలో చిత్తూరు జిల్లాలో అడుగుపెట్టనున్నాడని దమ్ముల గురించి మాట్లాడుతున్న ప్యాకేజీ స్టార్ రోజా వారాహి వాహనం ముందు దమ్ముల గురించి తెలుసుకుంటాం రా అని సవాల్ విసిరారు.

జనసైనికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన జ్యోతుల

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామానికి చెందిన జనసైనికులు పెంకే గుర్రయ్య మరియు కర్రి మంగ కారు ప్రమాదంలో మరణించడం జరిగింది. బుధవారం పిఠాపురం జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు చేబ్రోలు గ్రామంలో గల స్వర్గీయ పెంకె గుర్రయ్య మరియు కర్రి మంగ ఇళ్లకు వెళ్లి పరామర్శ చేశారు. రెండు కుటుంబాలు కూడా నిరుపేదలు కాబట్టి మరణాలకు సంతాపాలను తెలియజేస్తూ వారి యొక్క అవసరాల నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏ అవసరమైనా నన్ను సంప్రదించాలని పెంకె గుర్రయ్య తనయుడు పెంకే వెంకటేష్ కు కర్రి మంగ తనయుడు కర్రి మణికంఠలకు తగు భరోసా ఇచ్చారు. జ్యోతుల శ్రీనివాసు వెంట ఆకుల శ్రీను, గంటా గోపి, వులిశెట్టి సుబ్బారావు, దమ్ము చిన్న, గంటా గంగాబాబు, కీర్తి చిన్న, తేటకాయల శ్రీను, జ్యోతుల సీతారాంబాబు, పోలవరపు మోహన్, పెంకే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జులై 2023



పేదలకు–పెత్తందారులకు మధ్య పోటీ అని గొప్పలు చెప్పావు కదా జగన్ రెడ్డి: గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గం: జున్ను షాహిద్ నగర్ వాసులైన పేద ముస్లిం కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ జనసేన తరపున మేము వారికి అండగా ఉంటామని జనసేన నాయకులు గాదె అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ లోని 10వ వార్డులో బిఆర్ స్టేడియం వెనుక ఉన్న జున్ను షాహిద్ నగర్లో దాదాపు పేద ముస్లిం లు సుమారు 200 కుటుంబాలు నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ నివసిస్తున్నారు. ఈ కాలనీలో స్థానికులకు రోడ్లు వేశారు అందరికీ మున్సిపల్ కుళాయిలు కలెక్షన్లు ఉన్నాయి. వారు కరెంట్ బిల్లు అలాగే మున్సిపల్ పన్నులు కూడా కడుతూ జీవనం సాగిస్తున్నారు.. ఒక్కసారిగా మున్సిపల్ అధికారులు వచ్చి స్థానికులకు ఇంకొక చోట వసతి చూపించకుండా ఇల్లు మొత్తాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా పార్టీ ఆఫీసుకు వెళితే అక్కడ మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడు అలాగే వారికి కాల్ చేస్తే నేను బిజీగా ఉన్నాను, బెంగళూరులో ఉన్నాను అని మాయమాటలు చెప్పి తప్పించుకున్నారు అని స్థానికులు చెబుతుంటే చాలా బాధాకరంగా ఉంది. మేము జగన్ గారిని సీఎంగా చూడాలని అందరం కలిసి ఓట్లు వేసి గెలిపిస్తే మమ్మల్ని రోడ్లపై పడేసాడని వాపోతున్నారు.. ప్రజా ప్రతినిధి అంటే మీ ఫోటోలు, ఫ్లెక్సీలు పేపర్లలో వేసుకోవడం కాదు స్థానికులు ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపిస్తే మీరు ఎమ్మెల్యే అయ్యారు ఇలా పేదవారికి అన్యాయం జరుగుతుంది అని తెలిసి కూడా నువ్వు తప్పించుకొని తిరుగుతున్నావె నువ్వు ఏమి ప్రజాప్రతినిధివి..? పేదలకు అన్యాయం జరుగుతుంటే దాక్కొని తిరుగుతున్నావ్ నువ్వు ఒక ఎమ్మెల్యే వి పిలవడానికి సిగ్గుగా ఉంది.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కూడా ఈ మధ్య స్లోగన్స్ ఇస్తున్నాడు కదా..! పేదలకు—పెత్తందారులకు మధ్య పోటీ. రేపు రాబోయేది 2024 కురుక్షేత్రం మీరు పేదల పక్షాన ఉంటారా లేక పెత్తందారుల పక్షాన ఉంటారా అని అన్నాడు కదా.. మరి ఇప్పుడు మీరు ఇక్కడ పేద ప్రజల పక్షాన ఉన్నారా లేక పెత్తందారులు పక్షాన ఉన్నారా అని జనసేన పార్టీ అడుగుతుంది.. జనసేన పార్టీ డిమాండ్ చేస్తున్నాం. ఈ జున్ను షాహిద్ నగర్లో ఉన్న పేద ముస్లిం కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ మేము వారికి అండగా ఉంటాము. రోడ్లపై వచ్చి ధర్నాలు కూడా చేస్తాము వారికి న్యాయం జరిగే వరకూ జనసేన పార్టీ వారికి తోడు ఉంటుందని స్థానికులకు అండగా ఉంటామని తెలిపారు.. నాయుబ్ కమల్ మాట్లాడుతూ.. జున్ను షాహిద్ నగర్ లో గత 40 సంవత్సరాలు నుంచి ఇక్కడ మా పేద ముస్లిం కుటుంబాలు నివాసిస్తున్నాయి. వీరి ఇల్లు అన్యాయంగా అక్రమంగా పగలగొట్టడం చాలా బాధాకరం మా మైనారిటీలు జగన్ రెడ్డి గారికి ఓట్లు వేసి గెలిపించినందుకు మమ్మల్ని ఓటు బ్యాంకుగా చూస్తున్నాడే కాని మా ముస్లింల ఎదుగుదలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, నగర నాయకులు వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

అన్నమయ్య వరద బాధితులకు అండగా ఉంటాం

శతఘ్ని న్యూస్: రాజంపేట: అన్నమయ్య డ్యాం వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం వరదబాధిత ప్రాంతాలైన తొగురుపేట గ్రామంలో ఆయన పర్యటించారు. బాధితులను పరామర్శించారు. గ్రామవాసులు ఇంతవరకు వైసిపి ప్రభుత్వం హామీలు ఇచ్చారు తప్ప మాకు న్యాయం జరగలేదని ఆయనకు వివరించారు. ఈసందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం దాచుకోవడం, దోచుకోవడమే తప్ప ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ తప్పక విజయం సాధిస్తుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి మొదటి ప్రాధాన్యతగా అన్నమయ్య డ్యాం వరద బాధితులకే న్యాయం జరిగేలా చూస్తామని గ్రామ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.

అవనిగడ్డ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జనం కోసం జనసేన

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: అవనిగడ్డ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అవనిగడ్డ నాలుగో వార్డ్ నందు జనం కోసం జనసేన కార్యక్రమం 11వ రోజు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి జనసేన పార్టీని మరింత లోతుగా తీసుకెళ్లడం తద్వారా పవన్ కళ్యాణ్ గారు ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అవనిగడ్డ టౌన్ అధ్యక్షుడు రాజనాల వీరబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ టౌన్ ప్రజలకు బ్రహ్మ రథం పడుతూ.. ఈసారి తప్పనిసరిగా జనసేన పార్టీని గెలిపించుకోవడమే ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టౌన్ కమిటీ సభ్యులతో పాటు అవనిగడ్డ జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు బచ్చు శ్రీహరి, భోగి రెడ్డి నాగేశ్వరావు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ టౌన్ అధ్యక్షుడు రాజనాల వీరబాబు, అవనిగడ్డ కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ళమళ్ళ చందు బాబు, అవనిగడ్డ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు, తోట శ్రీను, తదితర జనసైనికులు, వీరమహిళలు పాల్గొని కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని వెళ్తున్నారు.

బెజవాడ మల్లి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం: గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామానికి చెందిన బెజవాడ మల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అతి చిన్న వయసులోనే నోటి కాన్సర్ కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ వారి అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించడం జరిగింది. అనంతరం వారి యొక్క కుటుంబ అవసరాల నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివ మొగిలి శ్రీను, బొజ్జ గోపి కృష్ణ, వీరాంరెడ్డి అమర్, పల్నాటి మధుబాబు, మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

పాతకోట, రేగం రహదారులను తారు రోడ్లుగా నిర్మించాలి

శతఘ్ని న్యూస్: అనంతగిరి: పాతకోట, రేగం, రహదారులను త్వరగా తారు రోడ్లుగా నిర్మించాలని అనంతగిరి మండలం జనసేన పార్టీ నాయకుడు మురళి డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. అనంతగిరి మండల కేంద్రము నుండి మాలింగ వలస, పాతకోట, రేగం, నందిగుమ్మి, మద్డి గరువు, వయా పెదబయలు గ్రామాలను అనుకొని నిర్మిస్తున్న రోడ్డును త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో రోడ్డు నిర్మించాలని అనంతగిరి జనసేన పార్టీ నాయకులు, మురళి, నవీన్, ప్రవీణ్, రామారావు బుధవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ఈ రింగ్ రోడ్డు కొరకు నాలుగు కోట్ల ఎనభై ఆరు లక్షల రూపాయలు మంజూరయ్యాయని అప్పటి అధికారులు కాంట్రాక్టర్లు కలిసి రోడ్డు మధ్యలో వదిలేసి నిధులన్నీ కాజేశారని, అలాగే మధ్యలో కల్వర్టు కూడా నిర్మించకుండా వదిలేయడంతో ఆయా గ్రామాల గిరిజనులు నిత్యావసర సరుకుల కోసం మండల కేంద్రానికి రావటానికి నానా అవస్థలు పడుతున్నారని అత్యవసర వైద్య సేవలు నిమిత్తం ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయత్నిస్తున్నారని నాయకులు విమర్శించారు. ఇప్పటికైనా ఈ రింగ్ రోడ్డు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే మండల కేంద్రానికి రావటానికి సుమారుగా ఒక వంద గ్రామాల గిరిజనులకు సమయం ఆదా అవుతుందని సుమారుగా ఒక 30 కిలోమీటర్లు మండల కేంద్రానికి రావటానికి దగ్గరవుతుందని నాయకులు తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ రోడ్డు పనులు జరగకపోవడంతో గిరిజనులపై జగన్ సవతి ప్రేమ చూపిస్తున్నారు అని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు అధికంగా పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జులై 2023

అవినీతిరాజకీయ ప్రక్షాళన జనసేనపార్టీ తోనే సాధ్యం

శతఘ్ని న్యూస్: పాడేరు నియోజకవర్గం: జి. మాడుగుల మండలం, వంజరీ పంచాయితి, గొయ్యి గుంట గ్రామస్తుల ఆహ్వానం మేరకు వారితో సమావేశమైన జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామస్తులే స్వచ్ఛందంగా జనసేన పార్టీ నాయకులకు సమావేశం కావాలని ఆహ్వానించడం పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీకి ప్రజలనుంచి లభిస్తున్న ఆదరణ ఎలా ఉందో చెప్పవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వివిధ మండల నాయకులు మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వ, వైఖరి, గిరిజన నిరుద్యోగులపై ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలు, సంక్షేమ పథకాల రూపేణా సంక్షోభంలో రాష్ట్ర ఆర్థిక స్థితి వంటి విషయాలపై గిరిజన జాతి ప్రజలకు మండల నాయకులు వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ వారికి చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ పాడేరు జనసేన పార్టీ ఇన్చార్జ్ డా. గంగులయ్య గ్రామస్తులనుద్దేశించి ప్రసంగిస్తూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు అన్నివర్గాల ప్రజలకు తీవ్రమైన మోసం చేసింది ఇప్పటికి చేస్తూనే ఉంది కాని ఆ విషయాన్ని గుర్తించలేకుండా ఉచిత పథకాలతో డబ్బుపంచే విధానాన్ని తెచ్చి ఆ విషయాన్ని ప్రజలు తమకు జరిగే నష్టాన్ని గుర్తించలేకుండా చేశారు. అయితే ఇక్కడ ఒకవిషయాన్ని రాష్ట్ర ప్రజలు, మనగిరిజన ప్రజానీకం కూడా గుర్తుపెట్టుకోవాలి మనిషి సహజ లక్షణం ఏమిటంటే ఉచితాల మాటున డబ్బుతో రాజకీయాలను ముడిపెడితే సగటు పౌరుడుకి జరిగే నష్టాలను గుర్తు పెట్టుకోలేరు. అంతటి సూక్ష్మ జ్ఞానంతో సామాన్యులు ఆలోచించలేరు. సరిగ్గా ఈ విధానాన్ని వైసీపీ ప్రభుత్వం చాలా చక్కగా తమ అవినీతి రాజకీయాలకు వాడుకుంది. కానీ గిరిజన విద్యావంతులైన నేటి యువత ఇప్పుడు వాస్తవిక ధోరణితో ఆలోచించి జనసేన పార్టీ ద్వారా మార్పు కోసం తమకు తాముగా జనసేన పార్టీకి చేరుతున్నారు. గ్రామ పర్యటన చేస్తూ గిరిజనప్రజాలకు చైతన్యం కలిగిస్తున్నారు. ముఖ్యంగా ఈ గ్రామం జనసేన పార్టీ నాయకులతో ఒక సమావేశం నిర్వహించండని ఆహ్వానం పలికిందంటే ఈ గ్రామస్తుల యొక్క అభ్యుదయభావలను అర్థం చేసుకోవచ్చు. గిరిజన ప్రజలారా ఈ సందర్భంగా మేము మీకు ఒక మాట చెప్పదలుచుకున్నాం తమ జాతికి రక్షణగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు తమ జాతి ప్రజల ఓట్లతోనే గెలిచి చట్టసభల్లో జాతికి అన్యాయం చేసే తీర్మానాలు చేస్తున్నప్పుడు కూడా ఉత్సవ విగ్రహాలలా దిక్కులు చూస్తూ కూర్చోవడం జాతికి చేసిన పెద్ద ద్రోహం గిరిజన జాతి ఆస్తిత్వంపై మంతగలిపే తీర్మానాలకు సహకరించే ద్రోహపు బుద్ధి వీళ్ళకి రావడం ఇప్పటికి మాకు అంతుపట్టని విస్మయం కలిగించే విషయం. గిరిజన జాతికిచ్చే మా సందేశం ఏమిటంటే ఒక నాయకుడిని ఎంచుకునేటప్పుడు అత్యంత పారదర్శక రాజకీయ పార్టీని ఎన్నుకోవాలి మన కర్మ ఏమిటంటే దబ్బాలుగా అవినీతి, అక్రమాలే ప్రధాన ఎజెండాగా వచ్చే పార్టీలను ఆశ్రయించడం కానీ ఇప్పుడు పారదర్శక రాజకీయాలు, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసే పార్టీ పవన్ కల్యాణ్ ద్వారా కాస్త ఆలస్యంగా వచ్చినప్పటికీ ఇప్పటికైనా పోయేందేమి లేదు జనసేనానికి తోడుగా నిలబడదాము. జనసేనపార్టీ ప్రభుత్వ స్థాపనకు మనవంతు సహకరిద్దాం మన గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేద్దాం రానున్న ఎన్నికల్లో బూర్జవ అవినీతి పార్టీలను తరిమి కొట్టి గ్రామ స్వరాజ్యాన్ని స్థాపిద్దాం. నాకో చట్టం నీకో చట్టం కాదు తప్పు చేస్తే నా తల అయిన తీసే చట్టం తెద్దామని సాక్షాత్ జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు ఇక్కడ అతని నిబద్ధత, నిజాయితీ, ప్రజా పాలన పరమైన ఆలోచన విధానాన్ని అర్థం చేసుకుందామన్నారు. సగటు గిరిజనుడు రాజకీయ విచక్షణ దృష్టితో ఓటు వేస్తే వైసీపీ, టీడీపీ పార్టీలకు డిపాజిట్లు కూడా రావు ఇది వాస్తవమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చంటిబాబు, లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజానికమంత గంగులయ్య చేతుల మీదుగా కండువాలు కప్పుకుని గొయ్యిగుంట గ్రామస్తులు జనసేనపార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల మండల నాయకులు లీగల్ అడ్వైజర్ కిల్లో రాజన్, అంకిత్ తాంగుల రమేష్, చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, చింతపల్లి నాయకులు ఉల్లి సీతారాం, కూడ అబ్బాయి దొర, హరి, శ్రీను, వీరన్న, వెంకటేష్, కొండబాబు, సంతోష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ లో దురాక్రమణ జరగలేదని నిరూపించగలరా..?

శతఘ్ని న్యూస్: నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.. పొట్టేళ్ల వాగు వద్ద మీ పేరుపై ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్లో దురాక్రమణ జరగలేదని నిరూపించగలరా..? అని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ప్రెస్ నోట్ ఇచ్చారు.. సర్వేపల్లి నియోజకవర్గం, శ్రామిక నగర్, పొట్టేళ్ళ వాగు దగ్గర కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్ లో మూడు ఎకరాలు దురాక్రమణ జరిగింది. ఆరు ఎకరాల లేఔట్ లో మూడు ఎకరాల భూమి రికార్డులో ఉండగా మూడు ఎకరాలు పొట్టేళ్ల వాగు అయితే ఏమి అసైన్డ్ భూమి ని ఆక్రమించి లేవుట్ వేయడం జరిగింది. ఎన్నో ఎకరాల పంట పొలానికి నీరందిస్తున్న ఈ వాగు దురాక్రమణ హేయమైన చర్య. సామాన్య మానవుడు కష్టపడి సంపాదించుకొని అత్యవసరాలను కూడా వాయిదా వేసుకుంటున్న తరుణంలో.. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు ఎప్పుడు అవసరమైతే అప్పుడు ప్రజా సంపదను, సహజ వనరులను దోచుకుని తింటూనే ఉన్నారు. గుర్తించిన ఈ ఒక్క లే అవుట్లోనే ఆరెకరాలలో మూడు ఎకరాలు దురాక్రమణ ఉంటే ఈ నాలుగేళ్లలో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరూ గుర్తెరిగి స్థానిక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పగలరు.

అవనిగడ్డలో జనంలోకి జనసేన 16వ రోజు

శతఘ్ని న్యూస్: అవనిగడ్డ నియోజకవర్గం: అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని రామకోటి పురం గ్రామంలో గ్రామ జనసేన అధ్యక్షులు భూపతి బాల రేణుకయ్య, అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషు బాబు ఆధ్వర్యంలో బుధవారం జనంలోకి జనసేన 16వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, అవనిగడ్డ మండల పార్టీ ఉప అధ్యక్షులు తుంగల నరేష్, బొప్పన పృథ్వి, ప్రధాన కార్యదర్శి కోసూరి అవినాష్, భోగిరెడ్డి నాగేశ్వరరావు, బచ్చు శ్రీహరి, 5వ వార్డునెంబర్ అడపా ప్రభాకర్ (సన్ని), కమ్మిలి సాయి భార్గవ్, జనసేన వీరమహిళలు భోగాది రాజ్యలక్ష్మి, బచ్చు కృష్ణకుమారి, బండే నాగ మల్లేశ్వరి, జనసైనికులు గుడివాక రామాంజనేయులు, గరికిపాటి వెంకటేశ్వరరావు, మాదివాడ వెంకట కుటుంబరావు, తోట ఆంజనేయులు, యర్రం శెట్టి సుబ్బారావు, బండే నరసింహ రావు, ఉద్దండి రామాంజనేయులు, గరికిపాటి శ్రీను, భూపతి సురేంద్ర, బర్మా రాఘవేంద్రరావు, పోషడపు మనోహర్, బోయిన గణేష్, బోంతు ప్రకాష్, మరియు కొత్తపేట, రామకోటిపురం, గ్రామ జనసైనికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

పాము కాటుతో మృతి చెందిన నిరుపేద రైతు కుటుంబాన్ని పరామర్శించిన వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: ఏర్పేడు మండలం, అంజిమేడు గ్రామానికి చెందిన నిరుపేద రైతు తాతే కాల్వ ప్రతాప్ రెడ్డి ఇటీవల పాము కాటుతో మృతి చెందడం బాధాకరం. వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీమతి వినుత కోటా బుధవారం పరామర్శించి, ధైర్యం చెప్పడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, తాతే కాల్వ ప్రతాప్ రెడ్డి ఇద్దరు పిల్లల చందువుల బాధ్యత తీసుకుంటామని కుటుంబ సభ్యులకు వినుత కోటా మాట ఇవ్వడం జరిగింది.

పొన్నలూరు ఎం.ఆర్.ఓ సమక్షంలో అన్ని రాజకీయ పార్టీల సమావేశం

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లాలో పొన్నలూరు మండలంలో ఎం.ఆర్.ఓ సమక్షంలో బుధవారం జరిగిన అన్ని రాజకీయ పార్టీల సమావేశంలో జనసేన పార్టీ పొన్నలూరు మండల అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు దోరడ్ల సుబ్రహ్మణ్యం నాయుడు, ఐ.టీ అధ్యక్షులు పిల్లిపోగు పీటర్ బాబు, ఐ.టీ ఉపాధ్యక్షులు పెయ్యల రవి, మండల కార్యదర్శి సుంకేశ్వరం శ్రీను, ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా, యూత్ లీడర్ గడిపూడి భార్గవ్, సంయుక్త కార్యదర్శి కాకాని అంజయ్య మొదలైన జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఓటర్ల లిస్టు నందు చనిపోయిన వారు, గ్రామం నుండి వెళ్లిపోయిన వారు, డూప్లికేట్స్ ఓటర్స్, వాటర్ పేరు అడ్రస్సు, ఫోటో, సవరణ, పోలింగ్ స్టేషన్స్ పరిశీలన చేయుటకు ప్రతి ఒక్క గ్రామానికి బి.ఎల్.ఓ లు వి.ఆర్.ఓ, వి.ఆర్.ఏ మరియు ఎం.ఆర్.ఓ సమక్షంలో సర్వే చేయడం జరుగుతుంది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జులై 2023



జనసేనకు మద్దతు ఇమ్మని శెట్టిబలిజ పెద్దలను కోరిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: తాళ్లరేవు మండలం, పోలేకుర్రు శెట్టిబలిజ గ్రామంలో శెట్టిబలిజ పెద్దలను బుధవారం జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ కలిసి జనసేన పార్టీకి మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, డా. ప్రసాద్, పోశింశెట్టి సూర్యప్రకాష్ రావు, కుడిపూడి కృష్ణ, చిట్టూరి నాగేశ్వరరావు, పంపన లక్ష్మణరావు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ బుధవారం ఇటీవల యాక్సిడెంట్ కు గురైన తాళ్లరేవు మండలం, గ్రాంటు గ్రామానికి చెందిన పిల్లి వీరనాగు, వారి సతీమణిని పలకరించారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన తాళ్లరేవు గ్రామానికి చెందిన గంజా లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు గ్రామ అధ్యక్షులు అత్తిలి బాబురావు, ఎం. సత్య మణికంఠ, చిక్కం సత్తిబాబు, కుడిపూడి కృష్ణ, పంపన లక్ష్మణ రావు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ పెద్దలను కలసిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం నియోజకవర్గం: జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ తాళ్లరేవు మండలంలో కేశవపురం, మల్లవరం గ్రామాలలో బుధవారం శెట్టిబలిజ పెద్దలను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశవపురం ముత్యాలమ్మ కమిటీ శెట్టిబలిజ గ్రామపెద్దలు వాసంశెట్టి శ్రీనివాసరావు, విత్తనాల రామకృష్ణ, బొంతు శ్రీను, వానచర్ల చంద్రరావు, గీసాల సత్తిబాబు అలాగే మల్లవరం గ్రామ శెట్టిబలిజ పెద్దలు కుడిపూడి కృష్ణ, చిట్టూరి నాగేశ్వరరావు, పంపన లక్ష్మణరావు మొదలగు వారు పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షులు అత్తిలి బాబురావు, కుడిపూడి కృష్ణ, చిట్టూరి నాగేశ్వరరావు, పంపన లక్ష్మణరావు పాల్గొన్నారు.

బొంతు నాగమణిని పరామర్శించిన బొంతు రాజేశ్వరరావు

పార్వతీపురం: రాజోలు నియోజకవర్గం: రాజోలు మండలం, సోంపల్లి గ్రామంలో సాయిబాబు అక్క బొంతు నాగమణి అనారోగ్యం ఉండి కోలుకుంటున్నారు. విషయం తెలుసున్న జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు బుధవారం వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. వారి వెంట మేకల ఏసుబాబు, రవితేజ తదితరులు ఉన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన పేడాడ

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస నియోజకవర్గం: ఆమదాలవలస మున్సిపాలిటీ, వెంగలరావు కాలనీకి చెందిన యువకుడు రాంసాయి అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ బుధవారం చనిపోయిన రాంసాయి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. తమ కుటుంబానికి జనసేన పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని భరోసాని ఇవ్వడం జరిగింది. అనంతరం కశింవలస గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన వాకాడ సింకయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళి మోహన్, టౌన్ జనసైనికులు, బగాది ఫణికుమార్, గంగు కోటేష్, సాగర్, తవిటి నాయుడు పాల్గొన్నారు.

సామాన్యులపై వాలంటీర్ కుటుంబం అరాచకం

పార్వతీపురం: ఒక వాలంటీర్ కుటుంబం సామాన్యులపై అరాచకానికి పాల్పడింది. ఈ ఘటన తిరుపతి సీతమ్మ నగర్ నందు చోటు చేసుకుంది. వివరాలలోనికి వెళితే.. స్థానిక సదుం, పీలేరు గ్రామస్థులైన నాగేంద్ర బ్రతుకు రీత్యా తిరుపతి సీతమ్మ నగర్ నందు తన భార్య, ముగ్గురు చిన్న పిల్లలతో జీవిస్తున్నారు. వీరి కుటుంబం జనసేనకు మద్దతుదారులుగా ఉన్నారు. అదే ప్రాంతంలో వాలంటీర్ గా పనిచేస్తున్న జానకి వారి కుటుంబ సభ్యులు కలసి కొంత మంది మద్యం మత్తులో ఉన్న రౌడీలచేత, మారణాయుధాలతో నాగేంద్ర కుటంబంపై దాడి చేయించారు. ఈ క్రమంలో నాగేంద్ర భార్య మెడలో ఉన్న బంగారు తాలి దొంగిలించారు. ఇది కేవలం వారు జనసేన పార్టీ వారు కావడం మాత్రమే.

రోడ్డు ప్రమాదానికి గురైన రొడ్డ శ్రీకాంత్ ని పరామర్శించిన శివకోటి యాదవ్

శతఘ్ని న్యూస్: నర్సంపేట నియోజకవర్గం: ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు రొడ్డ.శ్రీకాంత్ ఇటీవల ఖానాపురం గ్రామ శివారులోని నేషనల్ హైవే-365 రోడ్డుపైగల తుంగబంధం కాలువ బ్రిడ్జి వద్ద టూవీలర్ వాహనంపై పని మీద నర్సంపేటకు వస్తుండగా ఖానాపురం వైపు వెళ్తున్న బర్రెల మందలోని ఒక గేదే అనుకోకుండా ఒక్కసారిగా అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పి శ్రీకాంత్ బైక్తో సహా కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో శ్రీకాంత్ కు కుడి భుజం కంటే బొక్క విరిగి, కుడి మోచేయి, కుడి మోకాలు, కుడి పాదంపై గాయలవడంతో స్థానిక నర్సంపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ మేరుగు శివ కోటి యాదవ్ మరియు జనసేన నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, గుండం రేవన్ లు శ్రీకాంత్ ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని జాగ్రత్తలు చెప్పి అధైర్య పడవద్దని పార్టీ తనకు అండగా ఉంటుందని తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీకాంత్ కు భార్య, అతి చిన్న వయసున్న ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. రొడ్డ శ్రీకాంత్ జనసేన పార్టీ ఖానాపూర్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఉన్నారు.

వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టండి

పార్వతీపురం: కూకట్ పల్లి నియోజకవర్గం: జనసేన పార్టీ రాష్ట్ర మరియు కూకట్ పల్లి ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సూచనల మేరకు బుధవారం కూకట్ పల్లి జనసేన ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మమత కు వినతిపత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో వీధి కుక్కల దాడులు అధికమైనాయి రెండు రోజుల క్రితం కూకట్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న దయ్యార్ గూడా రూప సెంటర్లో మయాంక్ అనే 9 ఏళ్ల బాలుడు ఆడుకునే సమయంలో కుక్కలు దాడి చేసి బాలుడి ఎడమచంప, దవడ మరియు చెవి భాగాలను తీవ్రంగా గాయపరిచాయి గతంలో కూడా కూకట్ పల్లి నియోజకవర్గంలో మూసాపేట్ డివిజన్లో-117 ఉన్న యాదవ బస్తీ, కబీర్ నగర్ మరియు ఫతేనగర్ డివిజన్లో-118 ఉన్న భవాని నగర్ లో ఈ కుక్కల దాడుల వల్ల ప్రజలు ముఖ్యంగా స్త్రీలు మరియు పిల్లలు గాయపడ్డారు. కూకట్పల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని డివిజన్లో వీధి కుక్కలు అధిక సంఖ్యలో ఉండటం వల్ల అవి మనుషుల మీద పడి దాడి చేస్తున్నాయి కావున మీరు వెంటనే వీటిపై చర్యలు తీసుకొని నియోజకవర్గంలో వీధి కుక్కల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు మరియు సమస్యలను పరిష్కరించవలసిందిగా కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, నాగేంద్ర, వెంకటేశ్వరరావు, కిషోర్ నాగరాజు, కలిగినీడి ప్రసాద్, రాము, పండు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జులై 2023



జనసేన మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

శతఘ్ని న్యూస్: వైజాగ్ సౌత్: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ పాఠశాలలో వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గం నాయకులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 201ఏ గవర్నర్ డాక్టర్ కందుల నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ఈ వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 201ఏ అఫీషియల్ విజిట్లో భాగంగా క్లబ్బులు అన్నిటినీ పర్యటించడం జరుగుతుందని, అందులో భాగంగా వాసవి క్లబ్ వారు చేసే సేవలను పరిశీలించడం జరిగిందన్నారు.సామాజిక బాధ్యతగా వాసవి క్లబ్ నిర్విరామంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ఎంతోమందికి చేయూత అందిస్తుందని చెప్పారు. ఎన్నో పేద కుటుంబాలలో వెలుగును నింపిందన్నారు. వాసవి క్లబ్ మరియు జనసేన పార్టీ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్థంతో వాసవి క్లబ్ మరియు జనసేన పార్టీ పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే పాఠశాలకు వంట సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్ పర్సన్ చెక్క బంగార్రాజు, రీజినల్ సెక్రటరీ కేసారపు నాగేశ్వరరావు, జోన్ చైర్ పర్సన్ సిల్వర్ స్టార్ వరధాకృష్ణ, కొలుకూరి రామకృష్ణ, గుర్రాల శ్రీను, భాచ్చు అప్పలరాజు, ఎస్ సతీష్ కుమార్, కేసారపు సుబ్బారావు, ఉడా రాజు, కోట్ల రాధ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నీరుకొండ అన్నపూర్ణకు నివాళులు అర్పించిన బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: సీతానగరం మండలం, వంగలపూడి గ్రామానికి చెందిన నీరుకొండ అన్నపూర్ణ ఇటీవల స్వర్గస్తులయ్యారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి బుధవారం వారి ఇంటికి వెళ్లి నీరుకొండ అన్నపూర్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన పార్టీ నాయకులు మట్ట వెంకటేశ్వరావు, నాగారపు సత్తిబాబు, వీరమహిళ గోకాడ సూర్యావతి, మద్దాల యేసు పాదం, చీకట్ల వీర్రాజు, వణుపు లక్ష్మి, పిండి వివేక్, వేగిశెట్టి రాజు, దేనిడి మణికంఠ స్వామి (డి.ఎం. ఎస్), తోట అనీల్ వాసు, సంగుల రమేష్, దేవన దుర్గా ప్రసాద్ (డిడి), సుంకర బాబ్జి మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

పాండురంగారావు కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్:రాజానగరం:సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో నాగ పాండురంగారావు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వైద్యుల సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన పార్టీ నాయకులు మట్ట వెంకటేశ్వరావు, నాగారపు సత్తిబాబు, వీరమహిళ గోకాడ సూర్యావతి, వణుపు లక్ష్మి, పిండి వివేక్, వేగిశెట్టి రాజు, దేనిడి మణికంఠ స్వామి (డి.ఎం.ఎస్), తోట అనీల్ వాసు, సంగుల రమేష్, దేవన దుర్గా ప్రసాద్ (డి.డి), సుంకర బాబ్జి మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

మట్ట నల్లబ్బాయి కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీమతి బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: సీతానగరం మండలం సీతానగరం గ్రామంలో మట్ట నల్లబ్బాయి తల్లి మట్ట చెల్లాయమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన నాయకురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి బుధవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన పార్టీ నాయకులు మట్ట వెంకటేశ్వరావు, నాగారపు సత్తిబాబు, వీరమహిళ గోకాడ సూర్యావతి, మద్దాల యేసు పాదం, చీకట్ల వీర్రాజు, వణుపు లక్ష్మి, పిండి వివేక్, వేగిశెట్టి రాజు, దేనిడి మణికంఠ స్వామి (డి.ఎం. ఎస్), తోట అనీల్ వాసు, సంగుల రమేష్, దేవన దుర్గా ప్రసాద్ (డిడి), సుంకర బాబ్జి మరియు జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

గాయపడిన జనసైనికునికి చేయూత అందించిన సందీప్ పంచకర్ల

శతఘ్ని న్యూస్:భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలం దిబ్బడిపాలెంకు చెందిన జనసైనికుడు షినగం సురేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన్ని నియోజకవర్గం జనసేన ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో జనసైనికుడికి రూ. 20,000 ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో బి. వి కృష్ణయ్య, ఈ. ఎన్. ఎస్ చంద్రరావు, ఆనందపురం మండలం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

చిరు పవన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా

శతఘ్ని న్యూస్: రాజోలు: మోరిపోడు గ్రామానికి చెందిన జనసైనికుడు మాదిరెడ్డి పట్టాభి అందించిన ధన సహాయంతో డ్రైవర్ జీతం, ట్రాక్టర్ డీజల్ మరియు జనసేన పార్టీ చిరు పవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంక్ ద్వారా బుధవారం గోంది గ్రామ ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగింది.

క్రైస్తవ స్మశాన వాటిక కోసం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలి

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన. వెంకట మహేష్ 39వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు . సాయి శరత్ కమిటీసభ్యులు, పార్టీ నాయకులు తో కలిసి క్రైస్తవ స్మశానవాటిక ను సందర్శించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మీడియాతో మాట్లాడుతూ భవానీపురం క్రిస్టియన్ స్మశాన వాస్తవ పరిస్థితిని పరిశీలించటం జరిగిందని భవానిపురం క్రైస్తవ స్మశాన వాటికలో శవపేటికను తీసుకొని వెళ్లి నలుగురు నడిచే దారి లేదని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థన చేసే పరిస్థితి లేదని, ఇక్కడ స్థలం సరిపోక క్రిస్టియన్ సోదరులు మరణించిన వారిని భూస్థాపనకి చాలా ఇబ్బందులు పడుతున్నారని, క్రైస్తవులు భూస్థాపన కార్యక్రమం గాల్లో చేసుకోవాలా?అని కొన్ని సందర్భాల్లో పూడ్చిన దేహాలను కుక్కలు లాక్కెళ్ళిపోయే దుర్భర సంఘటనలు జరిగాయని, అని బ్రతికున్న వారిని ఓటు బ్యాంకుగా వాడుకొని గద్దెనెక్కిన వైసీపీ నేడు మరణించిన క్రైస్తవులకు ఆరడుగుల స్థలం కేటాయించలేరా? అని ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు క్రిస్టియన్ సోదరులు ఎన్నిసార్లు అడిగినా,గత నాలుగు సంవత్సరాలు నుండి ప్రత్యామ్నాయ స్థలం చూపడం లేదని, పశ్చిమ వైఎస్ఆర్సిపి కార్యాలయానికి 2 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారు కానీ క్రైస్తవ స్మశాన వాటిక కు 2 సెంట్లు. స్థలం కేటాయించలేరా? అని మీకు అక్రమ కట్టడాల మీద అక్రమ సంపాదన మీద దృష్టి క్రి క్రైస్తవుల పైన లేదని, క్రైస్తవ స్మశాన వాటిక కు ప్రత్యామ్నాయ స్థలం చూపు లేకపోయారని, ఇక్కడ గంజాయి బ్యాచ్ గంజాయి త్రాగటం మందు కొట్టడం జరుగుతున్నాయని, పోలీస్ నిఘా కొరవడిందని అన్నారు. డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ గారు మాట్లాడుతూ క్రైస్తవ స్మశాన వాటిక లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే స్థానిక నాయకులు పట్టించుకోవడంలేదని వీరు అక్రమ నిర్మాణాల దగ్గర వసూళ్లపై పెట్టిన శ్రద్ధ స్థానిక సమస్యల మీద పెట్టడం లేదని వీరు అధికారంలోకి వచ్చాక ఎంత దండుకున్నామా అనే ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదని, క్రైస్తవ స్మశాన వాటిక వద్ద బ్యానర్ కట్టడానికైతే ఇక్కడ స్థలం కావాలి కానీ లోపల ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసుకోవడానికి మీకు సమయం లేదాఅన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏలూరి సాయి శరత్, ధారా రాము, ఏసుబాబు,పేల కోటేశ్వరరావు, సుధాకర్, ప్రసాద్, తమ్మిన లీలా కరుణాకర్, హనుమాన్, కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, కమల సోమనాదం, వెన్న శివశంకర్, కార్తీక్, చనమల్ చనమల శెట్టి శ్రీనివాసరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జులై 2023





శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జులై 2023



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 20 జులై 2023



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 20 జులై 2023



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 20 జులై 2023



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)





JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam